శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## పింఛన్లను పంపిణీ చేసిన నారాయణ విపిఆర్



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం** నగరంలో పలు డివిజన్లలో ఉదయం 6 గంటలకే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు ఇంటింటికి తిరుగుతూ సోమవారం పింఛన్లను అందజేశారు. పింఛన్లు అందించేందుకు నేరుగా మంత్రి ఎంపిలే ఇళ్ల వద్దకే పింఛన్ల పంపిణీని అట్టహాసంగా ప్రారంభించారు. ఇంటి వద్దకే వెళ్లి పెరిగిన పెన్షన్ డబ్బులను లబ్ధిదారులకు అందించారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలుతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలకి సంబంధించిన రూ. 3 వేలు రూపాయిలు మొత్తం కలిపి రూ. 7 వేలు రూపాయలను అందించారు. దివ్యాంగులకు రూ. 6 వేలు పెన్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం



**చేజర్ల జులై 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సామాజిక పెన్షన్ 4 వేల రూపాయాలకు పెంచి బకాయిలతోపాటు జులై 1 తేదిన 7 వేల రూపాయాలు సొమ్ముగా చెల్లిస్తామని ఎన్నికల హామిలో ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు నిలబెట్టుకున్నాడని రాష్ట్ర దేవాదాయ,దర్మదాయశాఖ మంత్రి ఆనం రామనరాయాణరెడ్డి పేర్కున్నారు.ఈ సందర్బంగా మండలంలోని పెరమళ్ళపాడు వ్యవసాయ క్షేత్రంలో సామాజిక పెన్షన్ల పంపిణిపై సోమవారం మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఆత్మకూరు నియోజకర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు తాళ్ళూరు గిరినాయుడుతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో 65 లక్షల మందికి సామాజిక పెన్షన్లు పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నియమావాళి అమలులో వుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పెన్షన్ల పంపిణిలో కుంటి సాకులు చెప్పి పెన్షన్లు పంపిణి పై రాధాంతం చేయడంతోపాటు వాలింటర్లు లేకుండా ఇంటింటికి పెన్షన్లు పంపిణి చేయలేమని చేతులెత్తేసారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అదే ప్రభుత్వ అధికారుల చేత ఇంటింటికి వెళ్లి మొదటి రోజే ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందించడం జరిగిందని అన్నారు. పెన్షన్ దారుల కళ్ళలో ఆనందం చూసామని ఇది ఒక పండుగ లాగా కొని సాగిందని తెలిపారు. రాజు పాలన దక్షుడు అయితే ఆ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు అనేందుకు ఈ పెన్షన్ల పంపిణి కార్యక్రమం ఒ నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలో పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పిండంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్లు పంపిణి కార్యక్రమాన్ని నెరవేరుస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, మెట్టుకూరు ధనుంజయరెడ్డి,పాల్గోన్నారు.

## జగనన్న ప్రవేశ పెట్టిన సంప్రదాయాన్ని కొనసాగించిన ప్రభుత్వం

### పెన్షన్ దారులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు రూలర్, జూలై 1, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్లను నేటి నుంచి ప్రారంభించి ప్రతి ఇంటి దగ్గరకే అందించాలన్న నిర్ణయం సంతోషకరమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన అనేక సంస్కరణల్లో భాగంగా ప్రతి నెల ఒకటో తేది కల్లా పెన్షన్ దారులకు ఇంటికి వెళ్లి పెన్షన్ అందించడంమే కాక అలాంటి ఎన్నో సంస్కరణలు చేపట్టి బావి తరాల ప్రభుత్వాలకు మార్గదర్శిగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి అభినందించకకుండా ఉండలేకున్నానని ఆయన అన్నారు. ఇంటి దగ్గరకి వెళ్లి పెన్షన్ అందించాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లిన కొన్ని ప్రాంతా ల్లో వివిధ రకాల కారణాలవల్ల పేదవాడికి ఇంటికి ఈ రోజు పెన్షన్ చేరలేకపోయిందని ఆయన తెలి పారు. సమస్యలను అధిగమించి భవిష్యత్తులో ప్రతి నెల ఒకటో తేదికల్లా లబ్ధిదారులందరికీ ఇంటి దగ్గరికి పెన్షన్ చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. వైకాపాప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకి నేరుగా వెళ్లి పెన్షన్ అందించే ప్రక్రియ కొనసాగింపులో భాగంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు ఇళ్లకు వెళ్లి పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించడం జగనన్నను అనుసరించడమే అని ఆయన అన్నారు. జగన్ ప్రవేశ పెట్టిన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పెంచిన పెన్షన్లను సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పెంచిన పెన్షన్లను నేడు అందుకున్న ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు.

## పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** అవ్వా తాత కళ్లల్లో ఆనందం చూశాం.. స్వయంగా ప్రజాప్రతినిధులే వారి ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంలో లబ్దిదారుల్లో సంతోషం వెల్లి విరిసిందని, ఈ ఘనత అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఖజానా ఖాళీ చేసి వెళ్లినా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి సమర్థుడు అయిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎంతో అవసరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి వాటిని అమలు చేసేలా ఆయన చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గతంలో 200 రూపాయలు ఉన్న పింఛన్‌ను 2 వేలకు పెంచింది అప్పటి ముఖ్యమంత్రులు ఎన్టీఆర్ , చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌మోహన్‌రెడ్డి 2 వేలు ఉన్న పింఛన్‌ను మూడు వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టడమే కాకుండా స్థానిక ప్రజాప్రతినిధులే వారి ఇంటికి వెళ్లి స్వయంగా పంపిణీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేర్చేలా ముందుకు సాగుతామని ఈ విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కోవూరును అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, డీఎల్‌డీవో వసుమతి, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, గ్రామ దత్తత నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమూరు వాణి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాగరాజు, బీజేపీ నేతలు రాఘవేంద్ర, సుబ్బారావు, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, ముల్లా మున్వర్‌బాషా, అల్తాఫ్, కార్యకర్తలు, నేతలు ఉన్నారు.

## భారీ గజమాలతో ఎమ్మెల్యేకు సన్మానం



**వింజమూరు, జులై1, ప్రభాతవార్త :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను సోమవారం ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబు లురెడ్డి, యువ నాయకులు అం కినపల్లి శివశంకర్‌రెడ్డి , ఉప సర్పంచ్ విజయభాస్క ర్‌రెడ్డిలు భారీ గజమాలతో సత్కరించారు. గుండెమడకల గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమానికి వచ్చిన సురేష్‌ను ఘనంగా సత్కరించారు. సోమశిల హైలెవల్ కాలువ నిర్మాణ పనులకు నిధుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులనడిగి వివరాలు తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. టిడిపి నేతలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పింఛన్ల పంపిణీపై పర్యవేక్షణ



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 6 గంటలకే ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో ఈ పింఛన్ల పంపిణీ ఎలా ఉంది అనే విషయాలపై ఆకస్మిక పరిశీలన చేయడం జరిగింద ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలలో పెంచిన పింఛన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్‌కు సంబంధించిన మూడు వేలు బకాయిలతో పాటు పింఛన్‌దారులకు 7 వేల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. ఈ పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. అదేవిధంగా ప్రతి పింఛన్‌దారునికి ముఖ్యమంత్రి అందజేసిన పత్రంతో పాటు రసీదు కూడా ఇచ్చే లా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు మత్స్యకారులు, దివ్యాంగులు, అనారోగ్య బాధితులతో కలిపి మొత్తం 313750 మందికి ఈ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని నగదు చేతికి అందడంతో లబ్దిదారుల్లో ఆనందం వెల్లివిరిసిందని తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు అందజేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం సాయంత్రం లోగా నూరు శాతం పింఛన్ల పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పింఛన్‌దారులతో పింఛన్ ఎంత ఇస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, కోవూరు ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ రాజ్ ఏఈ పరమేశ్వరలింగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మాజీ సర్పంచ్ వనమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు దారపనేని శ్రీనివాసులునాయుడు, విన్నకోట రాధాకృష్ణ, రమేష్ యాదవ్, భాగ్యమ్మతో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి: కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జులై 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను(పిజిఆర్ఎస్) నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషనర్ వికాస్ మర్మత్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మౌలిక సదుపాయాల కల్పన,స్థలాలు,కాలువలపైన ఆక్రమణలు,టిడ్కో గృహాల కేటాయింపు,కచ్చా కాలువలు,డ్రైనేజీ సౌకర్యాలు,మంచినీటి కల్వర్టులు,నూతన రోడ్ల నిర్మాణం ,ప్యాచ్ వర్క్ పనులు వంటి అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని,అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని సూచించారు.విభాగాల వారీగా రెవెన్యూ-1,ఇంజనీరింగ్'11,ప్లానింగ్ -6,హౌసింగ్ -3,పబ్లిక్ హెల్త్-2,అకౌంట్స్ -4 పెన్షన్ -2,మొత్తం 29 వినతులను అందుకున్నారు .వినతులు పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని కమీషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద,ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్,సిటీ ప్లానర్ దేవీ కుమారి,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ,ఇతర అన్ని విభాగాల అధికారులు,సుపరెంటెండెంట్‌లు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 65.18లక్షల మందికి పెన్షన్లు పంపిణీ

### 4408కోట్లు నగదు పంపిణీ : ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, జులై1, ప్రభాతవార్త** :రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జులై మాసానికి సంబంధించి 65,18,496మందికి పెన్షన్లను మంజూరు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని సంగం, ఆత్మకూరు, ఏఎస్‌పేట, చేజర్ల, అనంతసాగరం, మర్రిపాడు మండలాల్లో ఆయన పెన్షన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలోని బట్టేపాడులో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి ఇంటింటికి వెళ్ళి పెన్షను ్ల అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ మాసంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో 65లక్షల మందికి 1959.38కోట్ల రూపాయలను పంపిణీ చేయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కొత్తగా పెంచిన పెన్షన్ నగదు నేపథ్యంలో 4,408కోట్ల రూపాయల నగదును పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలోని 1.25 లక్షల మంది గ్రామ , వార్డు సచివాలయ సిబ్బందితో పెన్షన్లను ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జూన్ నెలలో 38,127మందికి 11,43,81వేల రూపాయలను పంపిణీ చేయగా ప్రస్తుతం తమ ప్రభుత్వం జులై మాసంలో 26,08,12,500రూపాయలను పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా పెన్షన్ల పంపిణీకి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ సోమవారం ఉదయం 6గంటల నుండి ప్రారంభించారన్నారు. ఈకార్యక్రమం సాయంత్రానికి 90శాతం పూర్తయిందని మంగళవారం నాటికి నూరు శాతం పంపిణీ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 3వేల రూపాయల పెన్షన్‌ను 4వేల రూపాయలకు పెంచి అదనంగా మూడు నెలలకు సంబంధించి 3వేల రూపాయలను మొత్తంగా 7వేల రూపాయలు పెన్షన్ నగదును జులై నెల నుండే పంపిణీ చేసి రాష్ట్ర చరిత్రలో సరికొత్త రికార్డ్ సృష్టించారన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇస్తారన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మూడు రోజుల్లో పూరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సాయంత్రానికే పంపిణీ పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో మంత్రులు , ప్రజా ప్రతినిధులు , ఎన్‌డిఏ కూటమి నాయకులందరూ ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. సోమవారం ఉదయం 6గంటలకు సంగం మండలం సిద్దీపురం వీవర్స్ కాలనీలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంచనంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎస్‌పేట మండలంలోని హసనాపురం, చిరమన గ్రామాల్లో పంపిణీ చేశారు. ఆత్మకూరు మున్సిపాల్టీ , ఆత్మకూరు రూరల్ మండలంలోని బట్టేపాడు , చేజర్ల మండలంలోని బోడిపాడు ఎస్సీ కాలనీ, ఎస్టీకాలనీలో మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతసాగరం మండలంలోని సోమశిల, అనంతసాగరం , గౌరవరం, మర్రిపాడు మండలం లోని తిక్కవరం, మండల కేంద్రమైన మర్రిపాడు , డిసిపల్లి గ్రామాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివారెడ్డి, జిల్లాపరిషత్ సిఇఓ కన్నమ నాయుడు, ఆత్మకూరు ఆర్‌డిఓ మధులత, మాజీ ఎమ్మెలే ్య కొమ్మి లక్ష్మయ్యనాయుడు , డిసిసిబి మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ , నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరి గిరినా యుడు, ఆయా మండలాల్లోని ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామిని నిలబెట్టుకున్న ఆదర్శ సిఎం చంద్రబాబు : ఎంపి వేమిరెడ్డి



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త** ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు .బుచ్చిరెడ్డిపాళెం ఖాజా నగర్,దామరమడుగు వద్ద ఆర్ఆర్ నగర్‌లో ఎన్టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి కార్యక్రమం ఇది అని వారు తెలిపారు. చంద్రబాబునాయుడు మ్యానిపెస్టులో ప్రకటించిన విధంగా 3 వేల పెన్షన్‌ని 4 వేలు చేయడంతోపాటు ఏప్రిల్ మే,జూన్ మూడు నెలలకు వెయ్యి,వెయ్యి వంతున పెంచి 3 వేలు మరియు జులై నెల 4 వేలు మొత్తం 7 వేలు ఇవ్వడం ఒక చరిత్ర అని ఆమె ప్రశంసించారు. ఇక ఆగష్టు నుండి 4 వేలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ రోజు వేకోజామున 5.30 నిమిషాల నుండే పెన్షన్ల పంపీణి కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది,అధికారులందరు పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపీణి కార్యక్రమం చేస్తున్నామని,ప్రజల మొహాలలో ఆనందం చూస్తు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రతి హామి నెరవేరుస్తామని చెప్పారు. కోవూరు నియోజకర్గంలో 43 వేల మందికి పెన్షన్‌కి 30 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. ఇది రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన రోజు అని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ఆర్‌నగర్‌లో కేకు కట్ చేసి, సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండలాద్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు, పిఎండిఒ రాజ్యలక్ష్మి, కమీషనర్ రమణ బాబు, టిడిపి నాయకులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,బండ్ల కొండయ్య, ఏటూరు శివరామకృష్ణారెడ్డి , మైనార్టీనాయకులు బచ్చాభాయి,తాళ్ల నరసింహస్వామి, గుత్తా శ్రీనివా సులు , దుగ్గిశెట్టి హరినాద్, మైనార్టీ నాయకురాలు షేక్ ఫర్వీనా,షబ్బీర్, వింజం రామానాయు డు, పలువురు టిడిపినాయకులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కల వేదిక అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**నెల్లూరు అర్బన్,జులై1,ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు చర్చలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్ హరి నారాయణన్,జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్,డిఆర్ఓ లవన్న,జడ్పీ డిప్యూటీ సీఈవో చిరంజీవి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి వినతిపత్రాలను స్వీకరించారు.ప్రజలనుండి అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.వృద్ధులు,వికలాంగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య ,ఆర్అండ్ బి,ఇ రిగేషన్,విద్యుత్‌శాఖల ఎస్ఈలు గంగాధర్,కృష్ణమోహన్,విజయన్,డిటిసి చందర్,మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు,డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్,మెప్మా,ఐసిడిఎస్ పిడిలు రవీంద్ర,హేనా సుజన్,జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే



**బిట్రగుంట, జులై 1 ప్రభాతవార్త :** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని కావలి శాసనసభ్యు లు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండలం కోవూరుపల్లి అంబేద్కర్‌నగర్ సంఘం, బోగోలు మేజర్ పంచాయతీలోని బేతనీయ పేట, ఎస్సీపాళెం గ్రామాలలో ఆయన ఎన్టీఆర్ భరోసా కింద సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పెన్షన్ల పెంపు హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారన్నారు.రాష్ట్రం గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్‌ను ఏప్రిల్ నుండి అందజేయడం జరిగిందన్నారు. గ్రామాలలో పెన్షన్లు పంపిణీ చేస్తుంటే లబ్దిదారుల చిరునవ్వును చూస్తుంటే పండుగ వాతావరణం కనపడిందన్నారు. తాను కూడా ఎన్నికల వాగ్దానంలో పేర్కొన్న ప్రతి ఒక్క హామీని తూచ తప్పకుండా అమలు చేస్తానన్నారు. తాను అవినీతిని సహించనని, అక్రమ కట్టడాలు తొలగిస్తామన్నారు. అవినీతి ప్రోత్సహించే అధికారులను సహించనని హెచ్చరించారు. త్వరలో నియోజకవర్గాన్ని కనకపట్నంగా చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల, గ్రామ నాయకులు, బిజెపి, జనసేన నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన యంయస్ గౌడ్



**కావలి రూరల్, జులై 1 ప్రభాతవార్త :** ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మోర్లవారిపాళెం గ్రామంలో సోమవారం తుమ్మలపెంట పంచాయతీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యం.యస్.గౌడ్ ఆధ్వర్యంలో పెంచిన పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యంయస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వృద్దులకు, వికలాంగులకు పెంచిన పెన్షన్‌ను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు కటౌట్‌కి పాలాభిషేకం చేసిన నారాయణ



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం :** జూలై 1వ తేది వృద్ధాప్య, వితంతువులకు ఫించను రూ. 7 వేలు దివ్యాంగులకు రూ. 6 వేలు రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అందచేసిన సందర్భంగా నగర నియోజకవర్గ పరిధి వెంకటేశ్వర పురంలోని జనార్ధన్ రెడ్డి కాలనీలో మాజీ కార్పొరేటర్ జహీర్ ఆధ్వర్యంలో సిఎం చిత్ర పటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చేత సిఎం చంద్రబాబు చిత్రపటానికి నారాయణ పాలాభిషేకం చేయించారు. అనంతరం నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి పాలాభిషేకం చేశారు. ముందుగా వెంకటేశ్వరపురంలో ఇంటింటికెళ్లి లబ్ధిదారులకి ఫించన్లను నారాయణ, కోటంరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టిన బాబు



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం :** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్లను అందించి మాట నిలబెట్టుకున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల సూచన మేరకు సోమవారం రూరల్ నియోజకవర్గంలో క్లస్టర్ నంబర్ 2 పరిధిలో ఉన్న వార్డులు 2 వార్డు, 12 వ వార్డు 17వ వార్డులలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ 2 ఇంచార్జి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ పింఛన్లను అందజేశారు. చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాడని రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. బాబు ఇచ్చిన మాట ప్రకారం వెయ్యి రూపాయిలు అలాగే ఏప్రిల్, మే, జూన్ నెలలో కలిపి రూ. 3 వేలతో కలిపి లబ్ధిదారులందరికీ రూ. 7 వేలు పంపిణీ చేశామన్నారు. చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంచి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని సాబీర్ అన్నారు.

## పింఛన్లను పంపిణీ చేసిన మాతంగి



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల సూచన మేరకు సోమవారం 25 వ డివిజన్‌లో రూ. 7 వేలని లబ్ధిదారులకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి 25వ డివిజన్ ఇంచార్జి మాతంగా కృష్ణ యూనిట్ ఇంచార్జి సురాభత్తిన రవీంద్ర, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాతంగి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు పింఛన్లను ఇచ్చిన మాట ప్రకారం రూ. 7 వేలు ఫించను విడుదల చేసి అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని కూడా నెరవేర్చ నిర్వహిస్తారని తెలిపారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎంతో లోటు బడ్జెట్‌లో ఉన్న ఖజనా ఖాళీ అయినా పింఛన్లను సకాలంలో అందజేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన భూలక్ష్మి



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజ కవర్గ పరిధిలోని 23వ డివిజన్ పడా రుపల్లిలో తెలుగుదశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి సచివాలయ సిబ్బందితో కలిసి అవ్వ తాతలకు పింఛన్లను పంపిణీ సోమవారం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడఉతూ చంద్ర బాబు నాయుడు జగన్‌లాగా మాట తప్పే వ్యక్తి కాదని ప్రజాసేవే పరమావధిగా పనిచేసే ఏకైక వ్యక్తి అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతారని ఆమె అన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిన కూడా పింఛన్లు ఇస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పనబాక భూలక్ష్మి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాముూరు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు పాల్నొన్నారు.

## బోగోలు మండలంలో పెన్షన్లు పంపిణీ



**బిట్రగుంట,జులై 1 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో సోమవారం ఉదయం 6 గంటల నుండి పెన్షన్ల పంపిణీని చేపట్టారు. సచివాలయ సిబ్బందితో టిడిపి, బిజెపి, జనసేన నేతలు తమ పార్టీ కండువాలు కప్పుకుని ఉత్సాహం గా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి వారందరికి నమస్కారం చేసి ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని మీ ఆశీర్వాదాలు మా ప్రభుత్వానికి మెండుగా వుండాలని వారు ఆకాంక్షించారు.

## కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే రోడ్డు మార్గం ఏర్పాటు



**బిట్రగుంట, జులై 1 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో సరైన రోడ్డు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎన్నికల సమయంలో కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే అయిన వెంటనే రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన కావ్య కృష్ణారెడ్డి కొత్తూరు గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల వున్న చెట్లను తొలగించి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంద్రజాలకుడుగా మారిన ఉపాధ్యాయుడు



**బుచ్చి జులై 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఉపాధ్యాయుడు డాక్టర్ చీదరాల చెన్నయ్య విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతో శ్రమిస్తుం టారు. ఆయన నారాయణపురం పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థులకోసం ఏకంగా ఇంద్రజాలం నేర్చుకొని వారిలో నవ్వులు పూయి స్తున్నారు. ఈ తెలిసి ఆ గ్రామంలో ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సోమవారం ఆయన ఇంద్రజాలకు డుగా రకరకాల మ్యాజిక్కులు చేసి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విద్యాప్రవేష్ 90 రోజుల కార్యక్రమాల్ని రూపొందించందని అం దులో భాగంగా విద్యార్థులకు మ్యాజిక్ షోను నిర్వహిం చడం చెప్పారు. చిన్నారులతో ఆడుతుపాడుతు విద్యాభ్యాసం చేస్తే వారు పాఠశాలవైపు ఆసక్తి చూపిస్తారని అన్నారు. డాక్టర్ చెన్నయ్య విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు చేస్తున్న ప్రయోగాలు ఒక్కర్ని ఆకర్షిస్తున్నా .ప్రతి ఒక్కరు ఆయనను మెచ్చుకుంటున్నారు. టీచర్ కల్పన, గ్రామ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు,వికలాంగులకు అండగా నిలిచిన చంద్రబాబు

**వరికుంటపాడు,జూలై 1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న వృద్దులు, వికలాంగులు, వితంతువులకు తెలుగు దేశం ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అండగా నిలిచారనీ టి.కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు.



సోమవారం టి.కొండారెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు మందిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి ఇంటిటా తిరుగుతూ లబ్దిదారులకు పెంచిన పెన్సన్ నగదుతో పాటు ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబందించిన నగదును అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటపై నిలబడి పింఛన్లు ను 4 వేలుకు పెంచడమే కాక లబ్దిదారుదుకు నేరుగా ఇంటి వద్దనే అందించడం ఎంతో శుభపరిణామం అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉదయగిరి శాసన సభ్యుడు కాకర్ల సురేష్ నేతృత్వంలో తమ గ్రామం మరింత అభివృద్ది చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమములో టీడీపీ గ్రామ కమీటీ అధ్యక్షులు యర్రగూటి మాలకొండారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగు ప్రభాకర్ రెడ్డి,టీడీపీ నాయకులు మందిరెడ్డి ఓబుల్‌రెడ్డి,ఏనుగు మురళిధర్ ,గొల్లపల్లి కొండయ్య,మందిరెడ్డి రాజశేఖర్,పాతల రమేష్,మందిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం....కమనీయం...సీతారాముల కళ్యాణం

**వరికుంటపాడు,జూలై 1, ప్రభాతవార్త :** కళ్యాణం కమనీ యం. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు పొటెత్తగా ,వేద పండితులు వేద మంత్రోచ్ఛ రణల, మంగళ వాయిద్యాల నడు మ సీతమ్మ వారి



మెడలో మంగళసూత్రం వేయడంతో అత్యంత శోభాయమానంగా సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. మండలంలోని విరువూరు గ్రామ పరిధి మారుతినగర్ లో ఉన్న శ్రీ కొదండరామ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం ఉత్సవాల లో భాగంగా రెండవ రోజు సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా ముడియాల ఆంజనేయులురెడ్డి ,సుజాత దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల వారు సైతం తరలివచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రాత్రికి సీతారామలక్ష్మణ సమేత ఆంనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, డప్పు వాయిద్యాలు,టపాసుల మోతల నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు.సీతారాముల ఉత్సవాలలో భాగంగా మంగళవారం వసంతోస్వం,గ్రామోత్సవము నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## శ్రీ చైతన్య కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్

**కావలి రూరల్, జులై 1 ప్రభాతవార్త :** కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 3వ తేది మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాద రవికుమార్,డైరెక్టర్ పి.జానకిరాం, అకాడమిక్ ప్రిన్సిపాల్ పి.వి.రావు, నాక్ ప్రిన్సిపాల్ యం.రవికాంత్‌లు తెలిపారు. ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు నాలుగు బహుళజాతి కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. 2021,22,23,2024 విద్యా సంవత్సరంలో ఏదైనా డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు నాలుగు సెట్లు రెస్యూమ్స్, లేటెస్ట్ పాస్‌ఫోటోలతో జులై 3వ తేది ఉదయం 9 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## తోడేరు గ్రామంలో పింఛన్ల పంపిణీ

**పొదలకూరు, జూలై 1, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలో, తోడేరు గ్రామంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ ప్రక్రియ మొదలైంది. సచివాలయ సిబ్బందితో పాటు



స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. పెన్షన్ పంపిణీ అనంతరం టిడిపి పార్లమెంట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జమీర్ భాషా మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాము పింఛన్ల పంపిణీ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగానే ఇంటికి పెద్ద కొడుకులా అవ్వ తాతలకు రూ. 7000 రూపాయిలు పింఛన్ నగదు ఇస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఈ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, షేక్ షబ్బీర్, జహీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యో నారాయణ హరి



**కోవూరు, జూలై 1 ప్రభాతవార్త :** కరోనా సమయంలో వైద్యులు చూపిన చొరవ, తెగువ వెలకట్టలేనివని , ప్రాణాలను సైత ం లెక్కచేయకుండా రోగుల ప్రాణాలు రక్షించ డంలో వారి త్యాగ నిరతి కొనియాడదగి నదని తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 13 మంది వైద్యులను శాలువా, పూలమాల మెమెంటోలు అందజేసి సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో దేవుడు తర్వాత దేవుడు వైద్యుడినే అంటారన్నారు. అన్ని మతాలు వారివారి దేవుళ్లను ప్రార్థించినా ఆరోగ్యం విషయం వచ్చే సరికి వైద్యుడు వారితో సమానమన్నారు. అటువంటి వైద్యులు ఆరోగ్య సిబ్బంది కరోనా సమ యంలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రోగులను రక్షించడంలోనే మొక్కవోని దీక్షతో చొరవ చూపా రన్నారు. అటువంటి వైద్యులను ఈ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానించడం ముదహం అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ బిపిన్ రాయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థంగా జాతీయ స్థాయి వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆ మహనీయుడు చేసిన సేవలు ఎనలేనివన్నారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు , డాక్టర్ విజిత, డాక్టర్ వి. జ్యోతిప్రభ, డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ కేవీ వంశీకృష్ణ, మహమ్మద్ మొయిద్దీన్, డాక్టర్ వరుణ్, డాక్టర్ ఎస్‌కే కౌషిక, డాక్టర్ యల్లా భారతి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యుల డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్‌లను సత్కరించారు. అంతకుముందు డాక్టర్ బిపిన్‌రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడమే కాకుండా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకు న్నారు. ట్రస్టు సభ్యులు పి. హితేష్‌కుమార్, పి. మారుతీ తన్మయ్, వి. నిఖిల్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఆనందోత్సాహాలమధ్య పెన్షన్ అందజేత



**జలదంకి, జులై1, ప్రభాతవార్త :** అటు లబ్దిదారుల ముఖాలలో ఆనందం, ఇటు పార్టీ శ్రేణులు, నాయకులలో రెట్టించిన ఉత్సాహం వెరసి సోమవారం మండ లంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగవాతావరణంలో చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పెన్షన్లు పెంచుతా మని హామీఇచ్చారు. ఈక్రమంలో దీనిన విజయవంతంగ చేపట్టాలని నేతల పిలుపుతో అటు సచివాలయ సిబ్బంది అధికారులు కూటమి నేతలు అన్నివిధాల సిద్దమయ్యారు. ఆయా గ్రామాలలో ఉదయం ఆరు గంటల నుంచే పంపిణీకి శ్రీకారం చుట్టారు, ఎన్‌టిఆర్ భరోసా పెంచిన సామాజిక పింఛన్ల తెల్లారే సరికి తమ ఇంటి ముంగిట వచ్చివాలడంతో వృద్దులు, వితంతువులు, వంటరి మహిళలు, డప్పుకళాకారులు తదితర లబ్దిదారుల మోములలో అంతులేని సంతోషం నెలకొంది. నగదు తమ చేతికి రాగానే వారు ఎగిరి గంతేశారు. దానికి తోడునేతలు మన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీమేరకు ఎక్కడా ఆలస్యం చేయకుండా అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అంటు వివరించిచెప్పడం వంటివాటితో లబ్దిదారుల్లో బరోసా నింపినట్లయింది. మొత్తం మం డలంలోని 17పంచాయతీలలో క్రమపద్దతిలో అందజేయడం విశేషంమండల టిడిపి కన్వీనర్ పులిగుంట మదురెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణక్రాకలో సీనియర్ నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి, సోమవర ప్పాడులోజనార్ధన్‌రెడ్డి, తిమ్మసముద్రంలో తల్లపనేని మధునాయుడు, గట్టుపల్లిలో కొల్లా రాధాకృష్ణ, రామకృష్ణ, జనసేన నేత నిమ్మలపల్లి రామచైతన్య, బిజిపి నేత వడ్డే శ్రీనాధ్‌రెడ్డి, మారెళ్ళ బ్రహ్మారెడ్డి, ఇలా అయా గ్రామాల నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయడంలో సఫలీకృతులయ్యారు.

## పింఛన్ల పెంపు పై సర్వత్రా హర్షం



**వరికుంటపాడు, జూలై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ఫించన్లు పెంచడంతో పాటు ఒకటో తేదినే అందజేయడం చాలా గోప్ప పరిణామం అని మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జీ నాదెండ్ల రాజేంద్ర, మండల తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పెంచిన పెన్సన్ల అమౌంట్ ను అందజేశారు. పెన్సన్ల పెంపుతో లబ్దిదారులు ఎంతో ఆనందంతో ఉబ్బితబ్బి పోతూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండలంలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు ప్రతి లబ్దిదారుడు ఇంటికి వెళ్ళి ఫించన్లు పంపిణీ చేశారు. గొల్లపల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు గంగవరపు పుల్లయ్యనాయుడు, గంగవరపు శివరామయ్యలు పెన్సన్ల అందజేశారు. అలాగే పామూరుపల్లి పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ తెల్లగొర్ల సుశీల, గ్రామ సీనియర్ నాయకులు తెల్లగొర్ల వెంకటయ్య ధనేంకుల నాగేంద్ర, యువ నాయకులు మాదినేని వెంగళరావు, నక్కల నాగేశ్వరరావు, నక్కల నాగార్జున లు ఫించన్లు పంపిణీ చేశారు. యర్రంరెడ్డిపల్లి లో టీడీపీ నాయకులు నాదెండ్ల రంగరావు, వెంకటరత్నం లు ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. కాంచెరువు ఎస్సీ కాలనీ లో యువ నాయకులు కాకి లవన్ కుమార్ ,గొల్లపల్లి లక్ష్మయ్య లు గడప గడప కు వెళ్ళి ఫించన్లు అందజేశారు. దక్కునూరులో టీడీపీ నాయకులు దేవరపు మనోజ్‌కుమార్ ,సందిరెడ్డి వివేకనంద, దేవరపు తెల్లయ్య, మన్నం మహేష్, అశోక్ చౌదరి, మాలకొండయ్య, మాల్యాద్రి లు పెన్సన్లను పంపిణీ చేశారు.

## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**వరికుంటపాడు, జూలై 1, ప్రభాతవార్త :** ఇచ్చిన మాటకు కట్టుబడి జూలై నెలలో ఫించన్లు పెంచడంతో పాటు చెప్పిన రోజు నుండి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అని టీడీపీ యువ నాయకుడు పేరం సుధా కర్‌రెడి అన్నారు. సోమవారం తెల్లవారక ముందే సచివాలయ సిబ్బంది తో కలిసి గణేశ్వరాపురం గ్రామంలో గడప గడప తిరుగుతూ ఫించన్లు ను పంపిణీ చేశారు. ఏప్రిల్ నుండి పెంచిన పెన్సన్ అమౌంట్ తో కలిపి 7000 వేల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా యువనాయ కుడు పేరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన ప్రారంభం అయ్యిందని, అందులో భాగంగానే ఫించన్లు పెంచి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి లో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో విఆర్‌ఓ నరసింహారావు, టీడీపీ నేతలు బోనముక్కల వెంకటేశ్వర్లురెడ్డి, సింగంరెడ్డి వీర రాఘవరెడ్డి, గంటా ఖాజావళి, పేరం అశోక్ రెడ్డి, గాదిపోగు కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డయోరియా నిర్మూలనకు ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి



**నెల్లూరు అర్బన్, జులై1, ప్రభాతవార్త :** వర్షాకాలం సమీపిస్తున్న నేపధ్యంలో జిల్లాలో డయోరియా ప్రబలకుండా అన్ని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డయేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ప్రాంతంలో కూడా డయేరియా లక్షణాలు కనిపించకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, నీరు నిల్వ లేకుండా ఉండేలా ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జులై1 నుండ ఆగస్టు31వరకు జిల్లాలో డయోరియా నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఐదేళ్లలోపుచిన్నారులు డయోరియా బారినపడకుండా ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి డయేరియా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతి ఇంట్లో రెండు ఓఆర్ఎస్‌ప్యాకెట్లు, 14జింక్ మాత్రలు అంద జేస్తామని చెప్పారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డయోరియా నిర్మూలన చేపడుతున్నట్లు చెప్పారు. ఈ జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ దితరులు పాల్గొన్నారు.

## పింఛన్లను అందించిన విపిఆర్, శ్రీధర్ రెడ్డిలు



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు రూరల్ నియోజ క వర్గ పరిధిలోని కల్లూరుపల్లి హౌ సింగ్ బోర్డ్‌లో సోమవారం తెలుగు దేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ స భ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూ రు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీ ధర్ రెడ్డిలు పింఛన్ల పంపిణీని అట్ట హాసంగా ప్రారంభించారు. ఇంటి వద్దకే వెళ్లి పెరిగిన పెన్షన్ అమౌంట్ కు లబ్ధిదారులకు అందించారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలకి సంబంధించిన 3 వేలు మొత్తం కలిపి రూ. 7 వేలను అందించారు. దివ్యాంగులకు రూ. 6 వేలు పెన్షన్ అందించి వారిలో సంతోషం నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి, అరవ శ్రీనివాసులు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధా రవీంద్ర, హృదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పై అవగాహన ర్యాలీ



**నెల్లూరు, జూలై 1, ప్రభాతవార్త – వైద్యం** నగరంలోని సంతపేటలో ఉన్న డిఎం హెచ్‌వో కార్యాలయం నుండి గుప్తా పార్క్ సెంటర్‌లోని బిఈడి కళాశాల వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లి పెంచలయ్య మాట్లాడుతూ డెంగీ వ్యాధి చాలా ప్రమాదకరమని ఇది ఏడిస్ అనే దోమ వలన ఈ వ్యాధి సంభవిస్తుందని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలు దోమతెరలు వాడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. డిఎంఓఎఫ్ మాఫ్సీ మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభమైనందున దోమలు విరివిగా వృద్ధి చెందుతామని ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వ్యాధుల నివారణలో ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. ఫ్రైడే డ్రైడేని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం మీటింగు పోటులో జరిగిన సమావేశాల అదనపు డిఎంహెచ్ఓ షేక్ ఖాదర్ వలి మాట్లాడుతూ దోమల పై యుద్ధం ప్రకటించాలన్నారు. గ్రామాల్లో దోమలు లేకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. దోమల నిర్మూలనకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది తెలియజేయాలన్నారు. తదనంతరం అందరితో డెంగ్యూ రహిత సమాజం కోసం ప్రమాణం చేయించారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో పెంచలయ్య గోడపత్రికను ఆవిష్కరించారు. డాక్టర్ ఎన్‌సిడి ప్రోగ్రామ్ అధికారి సుభీరకుమార్, డెమో శ్రీనివాసరావు ఏఎన్ఓవి నాగార్జున రావు మలేరియా సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు చేస్తున్న సేవలు మరువలేనివి



**కావలి రూరల్, జూలై 1 ప్రభాతవార్త** ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు చేస్తున్న సేవలు మరువలేనివని కావలి డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రమణయ్య తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో సోమవారం కావలి డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడుని దుశ్శాలువ, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పి.వి.రమణయ్య మాట్లాడుతూ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు 87 సంవత్సరాల వయసులో కూడా 24 గంటలు అందుబాటులో వుంటూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. కావలి, పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఇక్కడ కార్పొరేట్ వైద్యుల చేత ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు పొందుతున్నారన్నారు. ఆయనను వైద్యుల దినోత్సవం సందర్భంగా సత్కరించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో రానున్న రోజులలో పేద ప్రజలకు వైద్య సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పి కార్యదర్శి ఎస్.కె.జిలానీబాషా, ఆర్‌యంపి అధ్యక్షులు యం.వి.మధుసూదనరావు, గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, జెవివి కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, ఘంటసాల రామచంద్రయ్య, సుబ్రమణ్యం, వైద్యశాల పిఆర్‌వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు విగ్రహాలను ఏర్పాటు చేయాలి-సిపిఐ



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 1, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని ఆజాద్ సెంటర్లో స్వాతంత్ర సమరయోధులు మైలానా అబ్దుల్ కలాం ఆజాద్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, అశ్వఖుల్ల ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్ సోమవారం కార్పొరేషన్ లో జరిగిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి పరిచి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఆజాద్ సెంటర్ పేరును కూడా గెజిట్ లో చేర్పించేలాగా తీర్మానం చేశారని పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఇక్కడ ఎలాంటి విగ్రహాలను ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్త పరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి వెంటనే స్వాతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను ఏర్పాటు చేయలని అలాగే ఆజాద్ సెంటర్‌ను అభజవృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యురాల బలవన్మరణం

### డాక్టర్స్ డే రోజు నగరంలో విషాదం



**నెల్లూరు క్రైం, జూలై 1, ప్రభాతవార్త** ఏం కష్టం వచ్చిందో ఏమో కానీ, నెల్లూరులో ఓ వైద్యురాలు సోమవారం బలవన్మరణానికి పాల్పడ్డారు. డాక్టర్స్ డే నాడే ఈ విషాద సంఘటన జరగడం మరింత బాధాకరం. పూర్తి వివరాల్లోకి వెళ్తితే.. నంబూరి జ్యోతి (37) చేజర్ల మండలం పిహెచ్‌సిలో వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. సోమవారం నెల్లూరు వైద్య కళాశాలలో కాన్సర్ వ్యాధిపై నిర్వహించిన వర్క్ షాప్‌కు హాజరైయ్యారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఫోన్ రావడంతో కళాశాల మేడ పైకి వెళ్ళిన ఆమె అక్కడ నుండి కిందకు దూకారు. పెద్ద శబ్దం రావడంతో విద్యార్థులు, ఇతర వైద్యులు బయటకు వచ్చి చూడగా జ్యోతి పడిపోయి కనిపించారు. తీవ్రగాయాలపాలైన ఆమెకు చికిత్స చేసే లోపు మృతి చెందారు. జ్యోతి భర్త రవీంద్ర కూడా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఆర్థోపెడిక్ వైద్యునిగా విధులు నిర్వర్తిస్తుంటారు. భార్య మరణ వార్త తెలియగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న రవీంద్ర కన్నీరు మున్నీరయ్యారు. మృతురాలికి మూడేళ్ళ వయసున్న పాప ఉంది. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న దర్గామిట్ట పోలీసులు ప్రమాదస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## గ్రామ గ్రామాన పెన్షన్ల పండుగ



**వింజమూరు, జులై1, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని పంచాయతీల్లో సోమవారం 6గంటల నుండే ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెన్షన్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి, జనసేన , బిజెపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక జిబికెఆర్ ఎస్టీ కాలనీలో ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు , వింజమూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు జూపల్లి రాజారావ్, రావిపాడు గ్రామంలో దంతులూరి వెంకటేశ్వరరావ్, కొండపల్లి వెంకటేశ్వర్లు, శంఖవరంలో భూమిరెడ్డిపెంచల రెడ్డి, భక్తవత్సల రెడ్డి ,చింతనబోయిన ప్రకాష్, చంద్రపడియలో పాములపాటి మాల్యాద్రినాయుడు, వేమూరి హజరత్ నాయుడు , టిడిపి నాయకులుపాల్గొన్నారు.

## నారాయణలో ఘంనగా డాక్టర్స్‌డే వేడుకలు



**నెల్లూరు, జులై1 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని గోమతి నారాయన సిబిఎస్సీ పాఠశాల, స్టోన్‌హౌస్ పేటలోని నారాయణ ఇంగ్లీషుమీడియం పాఠశాలల్లో జాతీయ వైద్యుల దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల వైదు ్యలు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సిబిఎస్సీ పాఠశాలలో డాక్టర్ యూన్సీ, , డాక్టర్ కేధార్‌నాద్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ వంశీలు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రవివర ్మ, ఆర్ ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ సుధీర్, డీన్ నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య, అరుణ, ఏఓ సాయి ప్రసాద్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెరీర్ ఎడ్యుకేషన్ పోగ్రాంపై అధ్యాపకులకు శిక్షణా తరగతులు



**నెల్లూరు, జులై1 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యశిస్తున్న 8నుండి సీనియర్ ఇంటర్ విద్యార్థులకు కెరీర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను విజయవంతంగా నిర్వహించేందుకు సోమవారం నగరంలోని స్థానిక అవెన్యూస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్షల ఆధ్వర్యంలో జిల్లాలోని 20 పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, అధ్యాపకులకు, జూనియర్ లెక్చరర్స్‌కు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ శారద కుమారి, ఏపిసీ సమగ్రశిక్ష ఉషారాణి లు పాల్గొని మాట్లాడారు. ఈ కెరీర్ ఎదు ్యకేషన్ ప్రోగ్రాంను రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చిన్ననాటినుండే ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు, అందుకు కావాల్సిన అర్హతలు, నేటి సమాజ పరిస్థితులు తదితర వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థిలో స్కిల్ డెవలెప్‌మెంట్‌ను ప్రోత్సహించి పెంపొందించాలని సూచించారు. ఈ శిక్షణా తరగుతులు మూడురోజుల పాటూ నిర్వహించటం జరుగుతుందన్నారు డిప్యూటీ డిఈఓ లక్ష్మీ ప్రసన్న, గ్లోబల్ ఎదు ్యకేషన్ సొసైటీ సీఈఓ రాక్వెల్ శరఫ్, డివిఈఓ మధుబాబు, మరళీదర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో ఏపికి మంచి రోజులు



**వెంకటాచలం జూలై 1 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయ డు నాయకత్వంలో ఆంధ్ర ప్రదే శ్‌కు మంచి రోజులు వచ్చాయని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నా రు. మండల పరిదిలోని గోలగమూడి తిక్కవర ప్పాడు, సర్వేపల్లి, ఇడిమేపల్లి ఈదగాలిలో గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాని సోమిరెడ్డి ప్రారంభించారు. జనసేన, బిజేపి, సచివాలయ శిబ్బందితో కలిసి లబ్దిదారులు ఇంటికి వెళ్లీ పింఛన్‌ను అందజేశారు. అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ రాష్టంలో మళ్లీ సువ రిపాలన ప్రారంభమైనదిని మోగా డిఎస్సీ, వచ్చి ల్యాడ్ టైటలింగ్ యాక్ట్ రద్దుయిపోయిందన్నారు. పేదవాడికి అన్న క్యాంటీన్లు ప్రారంభమైన్నారు. ఒక్క రోజు 4400 కోల్లు పంపిణి చేయడం సామన్యమైన విషయం కాదున్నారు. మూడు వేలు నుంచి నాలుగు వేల రైపాయలకు పింఛన్ పెంచి ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారు. సర్వేపల్లి నియోజక వర్గాన్ని అబివృద్ది పధములో నడిపించేందేకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## పెన్షన్ నగదు పెంపుతో ప్రతి ఇంట వెలుగులు !



**కావలి, జులై 1 ప్రభాతవార్త** పెన్షన్ నగదు పెంపుతో పెన్షనర్ల ఇళ్లు వెలుగుల్లో విరాజిల్లుతున్నాయని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పలు వార్డులలో అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలతో పెన్ష న్ల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. ఆమన స్వహస్తాలతో పెన్షనర్లకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిల బెట్టుకున్నారన్నారు. ఒకేసారి పెంచిన మొత్తాన్ని, ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా వర్తింపజేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు వృద్ధులకు 7 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. దివ్యాంగులకు పెంచిన పెన్షన్ 6 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షనర్ల ముంగిళ్లలోకే పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి లబ్దిదారుడి కళ్లల్లో ఆనందం చూశానన్నారు. ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన ఐదు హామీలను పాలనాపగ్గాలు చేపట్టిన తొలి రోజే సంతకాలు చేసి అమలు చేయడానికి శ్రీకారం చుట్టారన్నారు. వైసిపి అరాచక పాలన అంతమొందించడానికి మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ జత కట్టడం జరిగిందన్నారు. అరాచక పాలనను ప్రజలు సాగనంపారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుంద న్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో నడుపుతామన్నారు. పట్టణంలోని 5,10,15,25,40 వార్డులలో, కావలి రూరల్ మం డలంలోని గౌరవరం, బోగోలు మండలంలోని కోవూరుపల్లి, సంఘం, బేతనీయపేట, ఎస్వీపాళెం, దగదర్తి మండలంలోని అనంతవరం, కెకెగుంట, అల్లూరు మండలంలోని సింగపేట గ్రామాలలో జరుగుతున్న పెన్షన్ కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి తొలుత కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, డిఎస్పీ వెంకట రమణ, బిజెపి నేతలు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన పట్టణ అధ్యక్షులు పబ్బా సాయివిఠల్, జనసేన సీనియర్ నేత యం.వి.సిద్దు, ఆలా శ్రీనాథ్, టిడిపి, బిజెపి, జనసేననాయకులు, కార్యకర్తలు, అన్ని మండలాల ఎంపిడివోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కార్యాలయంలో అగ్నిప్రమాదం



**నెల్లూరు క్రైం, జులై 1, ప్రభాతవార్త** నగరంలోని ఇం దిరా భవన్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కా ర్యాలయంలో సోమవారం అగ్ని ప్రమాదం జరి గింది. వివరాల్లోకి వెళితే స్థానిక న్యూటాకీస్ థియే టర్ అనుకొని ఉన్న మూడంతస్తుల బిల్డింగ్ రెండవ అంతస్తులో ఒక ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ కార్యాలయం ఉంది. సోమవారం ఉదయం భవనం నుండి పొగలు రావ దాన్ని గమనించిన స్థానికులు డయల్ 100కు సమాచారం ఇ వ్వగా వారి ద్వారా విషయం తెలుసు కున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అతికష్టం మీద మం టలను అదుపులోకి తీసుకురాగలిగారు. ఇదే .భవంతిలో కింది అంతస్తుల్లో ఒక జాతీయ బ్యాంకు, దుకా ణాలు ఉన్నాయి. మంటలు వాటి వరకు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఫైనాన్స్ కార్యాలయంలోని పలు దస్త్రాలు, ఫర్నిచర్ అగ్నికి అహుతయ్యాయి. ఈ సంఘటనపై ఫిర్యాదు అందుకున్న సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. అయితే షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని అందరూ భావిస్తున్నారు.






## డ్రైవర్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి



**కావలి రూరల్, జులై 1 ప్రభాతవార్త :** కావలి పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయంలో గత 32 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేస్తున్న కార్యాలయ డ్రైవర్ బ్రహ్మదేవి వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని కావలి డివిజన్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.జె.రవికుమార్ తెలిపారు. కావలి పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం డ్రైవర్ బ్రహ్మదేవి వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి చేత భారీ కేక్‌ను కట్ చేయించి వారిని దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.జె. రవికుమార్ మాట్లాడుతూ అందరితో ప్రేమాభిమానంతో వుంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలను బ్రహ్మదేవి వెంకటేశ్వర్లు పొందారన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ కలికి యానాదిరెడ్డికి నమ్మిన బంటుగా వుంటూ ఆయన ఆశీస్సులతో పంచాతీరాజ్ డివిజన్ కార్యాలయంలో పనిచేసి పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా వెంకటేశ్వర్లను ఒక డ్రైవర్‌గా కాకుండా ఒక మంచి మిత్రుడుగానే చూడడం జరుగుతుందని తెలిపారు. డ్రైవర్ బ్రహ్మదేవి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో అందరి సహాయ సహకారాలతో డ్రైవర్‌గా పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొందడం జరిగిందన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, విశ్రాంత అధికారి గోపీకృష్ణ, కావలి డివిజన్ డిఇలు, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ దళితులకు టీటీడీ చైర్మన్ ఇవ్వాలని కోరిన-ఆర్.పి.ఐ జిల్లా అధ్యక్షులు మాబు



**నెల్లూరు కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:** హిందూ దళితులను టీటీడీ చర్మన్ ని చేయాలని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథావలెని సోమవారం న్యూఢిల్లీ లోని సెంట్రల్ మినిస్టర్ క్వార్టర్స నందు నెల్లూరు జిల్లా ఆర్.పి.ఐ అధ్యక్షులు ఎస్.కే మాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్దిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ఉందనీ ఈ సారి టీటీడీ చైర్మన్ పదవి హిందూ దళితులకు కేటాయించే విధంగా చూడాలని ఆయనను కోరామని తెలిపారు. ఏపీ గత ప్రభుత్వంలో దళితులు, ముస్లింలు, ఆదివాసీల మీద జరిగిన దాడులు అఘాయిత్యాల పై విచారణ జరిపించి దాడులకు గురి అయిన క్షతగాత్రులకు సామాజిక న్యాయం అందే విధంగా వారికి అండగా ఉండాలని వారికిభరోసా కల్పించాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## పదవివిరమణ చేసిన గురవారెడ్డికి ఘనసన్మానం



**చేజర్ల జులై 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్ల సహకార సంఘంలో సిఇఒగా విధులు నిర్వహిస్తు రాగిపిండి గురవారెడ్డి సోమవారం పదవి విరమణ చేయడంతో సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలో సుమారు 43 సంవత్సరాల సహకార సంఘంలో విధులు నిర్వహించారు. మండల రైతుల మనన్నలు పొందారు. విశిష్ట సేవలు అందించి సహకార సంఘాన్ని అభివృద్ది బాటలో నడిపించడంలో తోడ్పాటు అందించారు. ముందుగా సన్మాన గ్రహీత గురవారెడ్డిని శాలువాలు, పూల బోక్కేలతో సిబ్బంది పలువురు రాజకీయనాయకులు, బంధువులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సొసైటీ అధ్యక్షులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి, మాజీ ఎంపిపిలు రావి పెంచలరెడ్డి, అన్నలూరు శ్రీనివాసులునాయుడు, మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, కలువాయి జడ్‌పిటిసి డి .అనీల్‌కుమార్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మి రమేష్‌నాయుడు, ఆముదం భగవాన్‌రెడ్డి, బిజెపి నాయకులు కుంకు బాలయ్యనాయుడు, వావిలేరు గ్రామ సర్పంచ్ గోనుగుంట రాంబాబు పాల్గోన్నారు. రావిపిండి గురవారెడ్డి సహకార సంఘంలో చేసిన సేవలు వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సహకార సిబ్బంది, బంధువులు, స్నేహితులు, పాల్గోన్నారు.

## రాష్ట్ర మంతా పెన్షన్ల పండుగ

### దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**సంగం జులై 1 ప్రభాతవార్త** ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పెన్షన్ల పంపీణి కార్యక్రమం ఏ గ్రామానికి వెళ్ళిన ఒక పండుగ వాతావరణాన్ని మరిపించిందని దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సిద్దీపురంగ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమానికి విచ్చేసిన సందర్బంగా ఆర్‌డిఓ మధులతా, డిఆర్‌డిఎ సాంబశివారెడ్డి, టిడిపినాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామి ప్రకారం జులై మొదటి నెలలో 3 వేలు మరియు 4 వేలు కలిపి మొత్తం 7 వేలు పెన్షన్ దారులకు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రం మొత్తం ఈకార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల 18 వేల 4వేల 96 మందికి పెన్షన్లు పంపీణి చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇది ఒక మహా ఉద్యమమని, చంద్రబాబునాయుడు చేస్తున్న యజ్ఞమని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్థాపించిన డాక్టర్ నందమూరి తారకరామారావు ఆశయసాధనలో చంద్రబాబునాయుడు ముందుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, తాళ్ళూరు గిరినాయుడు, జనసేన నాయకులు నలిశెట్టి శ్రీదర్, బిజెపి నాయకులు మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలకేంద్రమైన సంగంలో పెన్షన్ల పంపీణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కర్నాటి రవీంద్రరెడ్డి, కోటు వెంకటరమణారెడ్డి, గుళ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, బాణా శ్రీనివాసులరెడ్డి, గిరి, శ్రీహరినాయుడు, బాబు, తదితరులు పాల్గొన్నారు.